# నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 35 | పేజీలు: 5 | వెల: రూ.4/- | శనివారం 27 సెప్టెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి

## నీట మునిగిన ఎంజీబీఎస్.. తాత్కాలికంగా మూసివేత..

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (నమస్తే ఉదయం)



హైదరాబాద్ నగరాన్ని మూసీ వరద ముంచెత్తింది. మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎంజీబీఎస్ వద్ద మూసీ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. ఈ క్రమంలో ఎంజీబీఎస్ వద్ద ఉన్న రెండు బ్రిడ్జిల పైనుంచి మూసీ ఉరకలేస్తోంది. దీంతో ఎంజీబీఎస్‌ను వరద నీరు చుట్టుముట్టింది. ఎంజీబీఎస్‌లోకి వరద నీరు రావడంతో.. తాత్కాలికంగా మూసివేశారు. ఎంజీబీఎస్ లోపలికి ఆర్టీసీ బస్సులు, ప్రయాణికులు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై
# జీవో విడుదల చేసిన ప్రభుత్వం
### రిజర్వేషన్ల అమలు కోసం తనకున్న అధికారాలతో రంగంలోకి తెలంగాణ ప్రభుత్వం

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై జీవో విడుదల చేసిన ప్రభుత్వం
- సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రభుత్వ నిర్ణయం
- అణచివేతకు గురైన బీసీ కులాలకు మరిన్ని అవకాశాలు
- రిజరేషన్ల పెంపుపై అసెంబ్లీ, కౌన్సిల్‌లో అన్ని పార్టీల మద్ధతుతో బిల్లు ఆమోదం
- పంచాయతీ చట్టం ప్రకారం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదనే నిబంధనను సవరించారు
- రిజర్వేషన్లు ఆమోదించాలని ఢిల్లీలో ధర్నా నిర్వహించిన రేవంత్
- అయినా ఇప్పటి వరకు రిజర్వేషన్ బిల్లును ఆమోదించని రాష్ట్రపతి, గవర్నర్




హైదరాబాద్, సెప్టెంబర్ 26 (నమస్తే ఉదయం)

రాష్ట్రంలో అణచివేతకు గురైన బీసీ కులాలకు రాజకీయంగా మరిన్ని అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం తీపి కబురు చెప్పింది. విద్య, ఉపాధి, రాజకీయ రంగంలో బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో తీర్మానం చేసిన విధంగానే తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 42 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. బీసీ కులాలకు సమాజంలో సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతోనే ఈ ఉత్తర్వులు (జీఓ ఎంఎస్ నెంబర్ 09) జారీ చేసినట్లు పేర్కొంది. భారత రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా సమానత్వం, సామాజిక న్యాయం కోసం తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఈ నిర్ణయం తీసుకున్నదని వెల్లడించింది. ఈ ఉత్తర్వుల ప్రకారం ఒకటి రెండు రోజుల్లో బీసీ రిజర్వేషన్లను ప్రకటించి, స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలకు రంగం సిద్ధమైందని సమాచారం. అప్పుడూ, ఇప్పుడూ కాంగ్రెస్ సర్కార్ లోనే ఎక్కువ శాతం రిజర్వేషన్లు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కాక ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేశారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వం 34 శాతం నుంచి 23 శాతానికి తగ్గించింది. 23 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లడంతో తాము రాజకీయంగా నష్టపోయామని బీసీ సంఘాలు చెబుతున్నాయి.



# బీహార్‌లో ఎన్నికల తాయిలం
### ఒక్కో మహిళ ఖాతాలో రూ.10వేలు
### మహిళా రోజ్‌గార్‌కు ప్రధాని మోడీ ప్రారంభం

న్యూఢిల్లీ/హైదరాబాద్, సెప్టెంబర్ 26 (నమస్తే ఉదయం)

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో బిహార్ ప్రభుత్వం అక్కడి మహిళలకు నవరాత్రి కానుక అందించింది. ఒక్కొక్కరికీ రూ.10వేలు చొప్పున 75లక్షల మంది మహిళల ఖాతాల్లో డబ్బు జమ చేసింది. శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన' ప్రారంభించడం ద్వారా నేరుగా వారి ఖాతాల్లోకి నగదు బదిలీ చేశారు. దిల్లీలో ఉన్న మోదీ వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనికి బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, ఇతర మంత్రులు హాజరయ్యారు. రూ.7,500 కోట్లతో బిహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకు వచ్చింది. మహిళా సాధికారత, స్వయంఉపాధి కల్పించడం దీని ఉద్దేశం. ప్రతి కుటుంబంలో ఒక మహిళకు ఈ స్కీమ్ కింద రూ.10వేలు నేరుగా అందాయి. తర్వాత వివిధ దశల్లో ఆ సహాయం రూ.2 లక్షల వరకు ఉండనుంది. స్వయంఉపాధి కోసం పశుపోషణ, వ్యవసాయం, -టైలరింగ్ వంటి రంగాల్లో ఆ మొత్తాన్ని ఉపయోగించుకోవచ్చని ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది.

# భారీ వర్షాలకు జంట జలాశయాలకు భారీ వరద నీరు

గేట్లు ఎత్తివేయడంతో పర్వాలు దక్కుతున్న గండిపేట జలాశయం నీళ్లు



### ఉస్మాన్ సాగర్ 11 గేట్లు,హిమాయత్ సాగర్ 6 గేట్లు ఎత్తివేత

రాజేంద్రనగర్,సెప్టెంబర్26 (నమస్తే ఉదయం) ఎగువన కురుస్తున్న కుండపోత వర్షాలతో జంట జలాశయాలైన ఉస్మాన్ సాగర్,హిమాయత్ సాగర్ లోకి భారీగా వరద నీరు చేరుతోంది.ఈసా,మూసీ నదుల నుంచి పెద్ద ఎత్తున వరద ప్రవాహం జంట జలాశయాల్లోకి చేరడంతో అవి నిండుకుండలా మారాయి.గంటగంటకు వరద పెరుగుతుండటంతో జలమండలి అధికారులు రెండు జలాశయాల గేట్లను ఎత్తి మూసీలోకి వదులుతున్నారు.సాయంత్రం గంటల వరకు ఉస్మాన్ సాగర్ 11 గేట్లు 7 ఎడుగుల మేర ఎత్తి 7,986 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు.హిమాయత్ సాగర్ ఆరు గేట్లు మూడు అడుగుల మేర ఎత్తి 6,103 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.దీంతో మూసీలో వరద ప్రవాహం ఎక్కువైంది.దీంతో మూసీ నదికి వరద ఉధృతి పెరిగింది.మూసీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.నార్సింగి- మంచిరేవుల వద్ద రహదారిపై వరద నీరు పోటెత్తడంతో ఆ మార్గంలో రాకపోక నిలిపివేశారు.



## తెలంగాణ నూతన డీజీపీగా
# శివధర్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (నమస్తే ఉదయం)

తెలంగాణ నూతన డీజీపీగా శివధర్‌రెడ్డి నియమితులయ్యారు. 1994 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన శివధర్‌రెడ్డి.. ప్రస్తుతం ఇంటెలిజెన్స్ ఛీఫ్‌గా ఉన్నారు. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆయన అపాయింట్‌మెంట్ ఆర్డర్ అందుకున్నారు. నూతన డీజీపీగా నియమితులైన శివధర్ రెడ్డి స్వస్థలం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తూలేకలాన్ (పెద్దతుండ్ల) గ్రామం. ప్రైమరీ స్కూల్ నుంచి ఉన్నత విద్య వరకు హైదరాబాద్‌లోనే చదువుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్‌బీ పూర్తి చేసి కొంతకాలం న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. ఆ తర్వాత సివిల్స్‌కు ఎంపికై.. 1994లో ఇండియన్ పోలీస్ సర్వీస్‌లోకి ప్రవేశం పొందారు. ఏఎస్పీగా విశాఖ జిల్లాలోని అనకాపల్లి, నర్సీపట్నం, చింతపల్లిలో పనిచేశారు. గ్రేహౌండ్స్ స్క్వాడ్రన్ కమాండర్ గా, బెల్లంపల్లి, ఆదిలాబాద్, నల్గొండ, శ్రీకాకుళం, నెల్లూరు, గుంటూరు జిల్లాల ఎస్పీగా సేవలందించారు. ఎస్పీగా, డీఐజీ ఎస్ఐబీగా మావోయిస్టుల అణిచివేతలో కీలక పాత్ర పోషించారు. 2014-2016 మధ్య తెలంగాణ రాష్ట్రానికి మొదటి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వహించారు.



బేకరీ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి

# వ్యాపార సంస్థలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి
### మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్ పెద్ది సుధీర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఘట్కేసర్) సెప్టెంబర్ 25 (నమస్తే ఉదయం) విద్యావంతులైన ప్రతి ఒక్కరూ నిరుద్యోగులుగా మారకుండా ఉపాధి రంగాలపై దృష్టి సారించాలని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్ పెద్ది. సుధీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎన్ ఎఫ్ సి నగర్ లో మేడ్చల్ మల్కాజిగి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్, మాజీ సర్పంచ్ వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బేకరిని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్ పెద్ది. సుధీర్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ లు పాల్గొని రిబ్బన్ కట్ చేసి బేకరిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యావంతులైన ప్రతి ఒకరు ఉద్యోగులుగా మారకుండా ఉపాధి రంగాలపై దృష్టి సారించాలని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను వినియోగించుకొని ఉపాధి రంగాలలో రాణిస్తూ ఆర్థికంగా ఎదగాలని వారు సుంచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షులు మహేష్ గౌడ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాలు యాదవ్, 2 వార్డ్ మాజీ కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి, ఘట్కేసర్ మాజీ సర్పంచ్ యాదగిరి యాదవ్, ప్రధాన కార్యదర్శి బల్ల రాధాకృష్ణ ముదిరాజ్, డిసిసి ఉల్లి ఆంజనేయలు, బొక్క ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రూప్ సింగ్ నాయక్ కొంతమం అజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నరాల మల్లేష్, జంగారెడ్డి తో పాటు ప్రజాప్రతినిధులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు గగన్ పహాడ్, హిమాయత్ సాగర్‌లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం



రాజేంద్రనగర్/బండ్లగూడ, సెప్టెంబర్ 26(నమస్తే ఉదయం) గగన్ పహాడ్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో వివిధ మరమ్మత్రా నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని ఆరంఘర్, తమిళనాడు హోటల్ ప్రాంతాలలో ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, పద్మశాలిపురం విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పద్మశాలిపురం, ఆప్కో కాలనీ, మద్దివన్ కాలనీ, టీఎన్జీవో కాలనీ, శివాజీ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు, మెట్రో విద్యుత్ పీటర్ పరిధిలో మధ్యాహ్నం రెండున్నర నుండి మూడున్నర వరకు గగన్ పహాడ్ గ్రామం ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు

### హిమాయత్ సాగర్ లో...

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు వివిధ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని కాళీ మందిర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన సంజీవ్ గాంధీ నగర్, ఇండస్ వ్యాలీ, బైరాగి గూడ, శివ సాయి నగర్, సుబ్రహ్మణ్య కాలనీ విద్యానగర్ కాలనీస్, ఆర్య మైసమ్మ, శివపురి, విష్ణు పూరి ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

# శ్రీశ్రీ శ్రీ దుర్గా మాత ఆశీస్సులతో
# విద్యుత్ ఉద్యోగులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలి



టీజీ ఎస్ పీడీసీఎల్ సిఎండి కార్యాలయంలో శ్రీ దుర్గా మాత అమ్మవారికి పూజలు చేస్తున్న సిఎండి ముషారఫ్, డైరెక్టర్లు




శ్రీశ్రీశ్రీ దుర్గామాతకు పూజలు చేస్తున్న అధికారులు, సిబ్బంది



దుర్గామాతకు నిర్వహించిన పూజల్లో సిఎండి ముషారఫ్, సిబ్బంది

## టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్
## విద్యుత్ కేంద్ర కార్యాలయంలో ఘనంగా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 26(నమస్తే ఉదయం) శ్రీశ్రీశ్రీ దుర్గామాత ఆశీస్సులతో విద్యుత్తు ఉద్యోగులు, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని టీజీ ఎస్పీడీసీఎల్ సి.ఎం.డి ముషారఫ్ ఆకాంక్షించారు. శుక్రవారం శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా టీజీ ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో నెలకొల్పిన శ్రీ దుర్గా మాత అమ్మవారికి సీఎం డి ముషారఫ్, డైరెక్టర్లు నరసింహులు, కృష్ణారెడ్డి, శివాజీ, చక్రపాణి లత కలసి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి ముషారఫ్ అలీ మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులకు కోట్లాది రూపాయలు వెచ్చించి నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తోందని ప్రజలు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు. హైదరాబాద్ మహానగరం వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో అందుకు అనుగుణంగా ఆధునిక పరిజ్ఞానంతో విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేయటానికి కృత నిశ్చయంతో ముందుకు వెళ్తున్నామన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు విద్యుత్ మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపరిచేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక హెూదా నిర్వహించిన సి.ఎం.డి ముషారఫ్



కొత్త శాస్త్రం పై జరిగిన సదస్సులో పాల్గొన్న పశువైద్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎం జ్ఞాన ప్రకాష్ తదితరులు

## కోళ్ల పరిశ్రమ పై మరిన్ని పరిశోధనలు రావాలి

బుద్వేల్, సెప్టెంబరు 26 (నమస్తే ఉదయం) : కోళ్ల పరిశ్రమ లో ఉన్న వారి కి మేలు చేసే విదంగా పరిశోధనలు ఉండాలని పీవీ నర్సింహ్మారావు పశువైద్య విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ ఎం.జ్ఞాన ప్రకాశ్ అన్నారు. ఇండియన్ పౌల్ట్రీ సైన్స్ హైదరాబాద్ చాప్టర్, రాజేంద్రనగర్ పశు వైద్య కళాశాల కోళ్ల శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం రాజేంద్రనగర్ లో కోళ్ల పరిశ్రమ ప్రస్తుత స్థితిగతులు, ఏవియన్ ఇన్ ఫ్లూ యెంజా నివారణ చర్యలు అనే అంశంపై జరిగిన సదస్సు లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. కోళ్ల పరిశ్రమ ద్వారా ఆ రంగం పై ఆధారపడి జీవిస్తున్న పారిశ్రామిక వేత్తలకు అన్యాయం జరుగకుండ, అదే సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండ పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమం లో ప్రాజెక్టు డైరెక్టరేట్ అన్ పౌల్ట్రీ (పీడీపీ) డైరెక్టర్ డాక్టర్ ఆర్ చటర్జీ, పశువైద్య విశ్వవిద్యాలయ ఐ డీన్ డాక్టర్ ఎం. ఉదయ్ కుమార్, రాజేంద్రనగర్ పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మాధురి, పౌల్ట్రీ రంగ ప్రతినిధులు ఉదయ్ సింగ్ భయాన్, డాక్టర్ ఎం. హనుమంతరావు లు పాల్గొన్నారు.



అదనపు గదుల ప్రారంభోత్సవం లో పాల్గొన్న నవ జ్యోతి యూత్ క్లబ్ పెద్దలు, సభ్యులు

## నవ జ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో.... అదనపు గదులు ప్రారంభం

బుద్వేల్, సెప్టెంబరు 26 (నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ నవ జ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో నూతనంగా నిర్మించిన రెండు అదనపు గదులను శుక్రవారం క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం వై డానియేల్ చేతుల మీదుగా ప్రారంభించుకున్నారు. ఈ సందర్భంగా ఎం వై డానియేల్ మాట్లాడుతూ, రాజేంద్రనగర్ బస్తీ అభివృద్ధికి గడిచిన 50 సంవత్సరాలుగా నవ జ్యోతి యూత్ క్లబ్ చేస్తున్న సేవలను కొనియాడారు. యువత కు క్రీడల నిర్వాహణ, బస్తీలో మౌళిక సదుపాయాల కల్పనలో యూత్ క్లబ్ ముందుండి పనిచేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమం లో క్లబ్ అధ్యక్షులు వేముల వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటేశ్, కోశాధికారి జి.వేణుగోపాల్, బస్తీ పెద్దలు కనకమామిడి జంగయ్య, డాక్టర్ వి.శ్రీరాములు, మాజీ అధ్యక్షులు ఎస్ శ్యామాస్, ఎస్ జగదీశ్వర్, పి.ఈశ్వర్, బి. పద్మారావు, ఎస్. గంగాధర్, ఇ.శ్రీకాంత్, ఎం.శ్రీనివాస్, డి ఉమారెడ్డి, పి.జంగయ్య, ఎం క్రిష్ణ, శ్రీకాంత్, డండు నర్సింహ్మారాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 28న బుద్వేల్‌లో ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో విజయ దశమి ఉత్సవం

బుద్వేల్, సెప్టెంబరు 26(నమస్తే ఉదయం) : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) బుద్వేల్ బస్తీ ఆధ్వర్యంలో ఈ నెల 28న సాయంత్రం 5 గంటలకు శ్రీ శివాంజనేయ స్వామీ దేవాలయం పక్కన విజయ దశమి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు బుద్వేల్ వీరాంజనేయ శాఖ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సీనియర్ న్యాయవాది పాల్వాయి విద్యాసాగర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరౌతారన్నారు. వక్తగా విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ గరుడ విజయ్ కుమార్ పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో ఆయుధ పూజ, సామూహిక శ్రీ దుర్గాదేవీ హరతి ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## తెలంగాణ ఉద్యమ చరిత్రలో వీరనారి చాకలి ఐలమ్మ త్యాగాలు నాటి పోరాటానికి స్ఫూర్తిదాయకం

### కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 26 (నమస్తే ఉదయం)కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని వీరనారి చాకలి ఐలమ్మ జన్మదినం సందర్భంగా ఫతేనగర్ దోబీ ఘాట్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫతేనగర్ కార్పొరేటర్ ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చాకలి ఐలమ్మ తెలంగాణ ఉద్యమ చరిత్రలో అజరామరమైన వీరనారి అని, భూస్వాముల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ రైతాంగానికి స్ఫూర్తినిచ్చిన మహనీయురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆమె త్యాగాలు, పోరాటం నేటికీ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫతేనగర్ బాలానగర్ రజక సంఘం సభ్యులు, తమ కోరిక మేరకు దోబీ ఘాట్ ప్రాంగణంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి గ్రానైట్ నిర్మాణాన్ని ఏర్పాటు చేసినందుకు కార్పొరేటర్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ "వీరనారి చాకలి ఐలమ్మ త్యాగాలను గుర్తు చేసుకుంటూ, ప్రజల అభ్యర్థనలు నెరవేర్చడం నా కర్తవ్యమని భావిస్తున్నాను. ఫతేనగర్ అభివృద్ధి కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు బాలకృష్ణ, జనరల్ సెక్రెటరీ అశోక్, బిక్షపతి ఏట్టయ్య, బాగయ్య, శివరామకృష్ణ, రాము, సంఘ సభ్యులు, పాల్గొన్నారు.



## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖశాంతులతో ఆనందంగా ఉండాలి

### లోకశాంతి కోసం దేవి శరన్నవరాత్రులలో తొమ్మిది రోజులు తొమ్మిది రూపాలుగా అమ్మను పూజించి ఆరాధిస్తారు

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 26 (నమస్తే ఉదయం) శ్రీదేవీశరన్నవరాత్రులు ఉత్సవాల సందర్భంగా అల్లాపూర్ డివిజన్ లోని పర్వత్ నగర్, రామారావు నగర్, న్యూ రామారావు నగర్, గణేష్ నగర్ లలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకన్న, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహా యాదవ్, గిరిధర్, రాజశేఖర్ రెడ్డి శ్రీ నవ దుర్గ అసోసియేషన్ కమిటీల ఆహ్వానాల మేరకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పలు మండపాలలో ప్రతిష్ఠించిన దుర్గమాత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని సత్యం శ్రీరంగం చేతులమీదుగా ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలన్నారు. కులమతాలకతీతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ప్రజల ఐక్యతను చాటి చెప్తుతుందన్నారు. లోకశాంతి కోసం దేవి శరన్నవరాత్రులలో తొమ్మిది రోజులు తొమ్మిది రూపాలుగా అమ్మను పూజించి ఆరాధిస్తారని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సంతోషంగా, ఆరోగ్యాంగా, ఐశ్వర్యంతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, మహిళా అధ్యక్షురాలు భారతమ్మ, మస్తాన్ రెడ్డి, రవి ముదిరాజ్, సతీష్ రెడ్డి, శర్మ, సత్యం, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## తెలంగాణ సాయుధ రైతాంగ తొలి పోరాట యోధురాలు ఐలమ్మ

### టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్

కూకట్ పల్లి, సెప్టెంబర్ 26 (నమస్తే ఉదయం) తెలంగాణ సాయుధ రైతాంగ తొలి పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆమె చూపిన బాట నేటికీ అనుసరణీయమని టిపిసి ఉపాధ్యక్షుడ, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆమె జయంతిని పురస్కరించుకుని కూకట్ పల్లిలో ఆమె విగ్రహాలకు పూలమాలలు వేసి రమేష్ ఘనంగా నివాళులర్పించారు. ఈ నేపథ్యంలో దుష్టశక్తులపై ఐలమ్మ పోరాటాన్ని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, తూము వేణు, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, యాదగిరి, సత్యనారాయణ, నరసింహ యాదవ్, రాజు, తూము సంతోష్, శివ చౌదరి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు



## వినాయక మండపానికి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులను చేపట్టాలి

### కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కి వినతి పత్రం అందించిన కాలనీవాసులు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 26 (నమస్తే ఉదయం)శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీ లో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్, చిల్డ్రన్ పార్క్ చుట్టూ నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్ (ప్రహరి గోడ) నిర్మాణం వల్ల విగ్రహాల వెనుకవైపు రోడ్డులో ఉన్న వినాయక మండపానికి ఇబ్బంది లేకుండ నిర్మాణ పనులు చేపట్టాలని కాలనీ ప్రజలు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కి శుక్రవారం వినతి పత్రాన్ని అందించారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ విషయాన్ని శేరిలింగంపల్లి శాసన సభ్యులు పిఎసి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి కాలనీ వాసుల విన్నపాన్ని పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎం.డి ముజీబ్, సౌందర్య, రాము, అభి, రమేష్, అంబెద్కర్, మహేష్, మహేష్, శరత్, కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్, తహసిల్దార్ వెంకటేశ్వర్లు

## కాంగ్రెస్ హయాంలోనే పేదలకు సంక్షేమ ఫలాలు: ఎమ్మెల్యే జిఎంఆర్

### లబ్ధిదారులకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

### పోరాట యోధురాలు చాకలి ఐలమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, సెప్టెంబర్ 26 (నమస్తే ఉదయం) కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయని దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు గవినోళ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తకోట మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో తాసిల్దార్ వెంకటేశ్వర్లు తో కలిసి కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే జియంఆర్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ వనపర్తి జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి, మాజీ సిడిసి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ లోగల వ్యవసాయ పరిశోధన స్థానం (ఏ ఆర్ ఐ) ఆవరణలో గల వరి పరిశోధనా కేంద్రం వద్ద శుక్రవారం బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న శాస్త్రవేత్తలు, మహిళా ఉద్యోగులు, అధికారులు



బుద్వేల్ బన్సీలాల్ చౌరస్తాలో వీరనారి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న రజక సంఘం నాయకులు పెండ్యాల శ్రీధర్, బాలకృష్ణ, వెంకటేశ్ తదితరులు



పెద్ద తాళ్ళ కుంట వద్ద గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కొండమీది నర్సింగ్ రావు, పెండ్యాల సాయి మల్లిక్, లింగం తదితరులు



బుద్వేల్ రజక భవన్ లో చాకలి ఐలమ్మ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న సంఘం అధ్యక్షుడు పి సత్తయ్య తదితరులు



భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న ఆ సంఘం నాయకులు సుంకర రామ్మోహన్ రావు, ఎన్ జంగయ్య, పార్వతి తదితరులు

## వీర నారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని

# నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ, సెప్టెంబర్ 26(నమస్తే ఉదయం): జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవ వేడుకలను అధికారికంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభను రజక కులస్థులతో పాటు ఇతర కుల సంఘాల నాయకులు, అధికారులతో కలెక్టర్ పింకేష్ కుమార్ జ్యోతిప్రజ్వలన చేసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం తెలంగాణ ప్రాంతంలో రైతాంగ సాయుధ పోరాట యోధురాలిగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు బాసటగా నిలిచిన మహనీయురాలని,నేటితరం ఆమె అడుగు జాడల్లో నడుస్తూ సమాజ చైతన్యానికి పాటుపడాలన్నారు. అన్యాయాలను, అక్రమాలను మహిళ అయిన దొరల పాలన ఎదుర్కొని ప్రేరణ ఇచ్చారని, సమాజంలో అందరూ



వీర నారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాల వేస్తున్న జిల్లా కలెక్టర్, ఏఎంసి చైర్మన్

సమానమేనని, అందరికి జీవించే హక్కు ఉందని, ఈ లోకానికే ఆదర్శప్రాయురాలన్నారు. విద్యలో రాణిస్తూ యువత ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు. ప్రభుత్వం బి.సి. అభివృద్ధి, సంక్షేమం క్రింద అమలు చేస్తున్న పథకాలు లబ్ధిదారులు వినియోగించుకొని అభివృద్ధి పథంలో కొనసాగాలన్నారు. సమావేశం అనంతరం ఆమె ఆశయాలను కొనసాగిస్తామని, భావితరాలకు ఆదర్శంగా నిలుస్తామని, పలువురు కుల సంఘనాయకులు ఆమె చిత్ర పటానికి పుష్పాదళాలు సమర్పించి జోహార్ చాకలి ఐలమ్మ అంటూ...నీ అడుగు జాడల్లో నడుస్తామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఎన్ .ఎల్. నరసింహారావు, సహాయ బి.సి.సంక్షేమాధికారి బి.రవీందర్, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు మదార్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు ఎదునూరి నరేష్, డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి ఏఎంసీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, దిశ సభ్యులు బక్క శ్రీనివాస్, ఆర్టిఏ సభ్యులు అభి గౌడ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్, లింగాల గణపురం మండల రజక సంఘం అధ్యక్షులు రాజు, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల బాలరాజు, గీత కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బల్దే వెంకట మల్లయ్య, ఇతర కుల సంఘ సభ్యులు, జిల్లా అధికారులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ ధైర్య సాహసాలు స్ఫూర్తిదాయకం

### ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

### ధరూర్ లో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

ధరూర్ , సెప్టెంబర్26(నమస్తే ఉదయం)భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర చాకలి సాధన సమితి అధ్యక్షురాలు కొత్తకొండ్ల లక్ష్మీ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని ధరూర్ రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని శుక్రవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, చాకలి ఎస్ సి సాధన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మీతో కలసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూ పెత్తందారులకు, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ఐలమ్మ కుటుంబాని ఎన్ని చిత్ర హింసలు పెట్టిన ఎత్తిన జెండా దించని వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు. ప్రతి ఒక్కరు చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆంజనేయులు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, డి.ఆర్ విజయ్,డి.వై రామన్న, జిల్లా రజక సంఘం నాయకులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత చాకలి ఐలమ్మ



ఇటిక్యాల, సెప్టెంబర్26(నమస్తే ఉదయం)చాకలి ఐలమ్మ పోరాట పటిమను యావత్ తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువలేరని వివిధ పార్టీల నాయకులు, రజక సంఘం నాయకులు అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఇటిక్యాల మండలంలోని ఉదండాపూర్ గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర చాకలి ఎస్ సి సాధన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు కొత్తకొండ్ల లక్ష్మీ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కుర్వ విజయ్ కుమార్, నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్, ప్రజాసంఘాల నాయకులు, రజక సంఘం నాయకులు, ప్రారంభించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికే చాటి చెప్పి మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు.చాకలి ఐలమ్మ తెలంగాణ తిరుగుబాటు సమయంలో భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారిగా పోరాటం చేస్తూ తొలినాళ్లలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాడి, నిజాం ప్రభుత్వం మరియు భూస్వాముల అధికారానికి వ్యతిరేకంగా నిలబడిందన్నారు. ఆమె ధైర్యం మరియు పోరాటం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చాయని, భూమికోసం భుక్తి కోసం మరియు వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆమె ముఖ్య పాత్ర పోషించిందని,ఆమె విస్నూర్ దేశ్‌ముఖ్ జమీందార్ కి వ్యతిరేకంగా చేసిన తిరుగుబాటు, అనేక మందికి స్ఫూర్తినిచ్చిందని,ఇల్లునే కార్యాలయంగా భూస్వాముల బెదిరింపులు ఎదుర్కొంటూ, తన ఇంటిని కార్యాలయంగా మార్చి, నిజాం, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాట కార్యకలాపాలు నిర్వహించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రజక సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాలో మద్యం షాపుల టెండర్ల కు ఆహ్వానం

### జిల్లా ప్రొహిబిషన్ %౮% ఎక్సైజ్ అధికారి కె. అనిత



జనగామ, సెప్టెంబర్ 26 (నమస్తే ఉదయం) : తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు 2025%–%2027 మద్యం షాపుల లైసెన్సుల కోసం టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రొహిబిషన్ %౮% ఎక్సైజ్ అధికారి కె. అనిత తెలిపారు. శుక్రవారం జనగామ జిల్లా ప్రొహిబిషన్ %౮% ఎక్సైజ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కె.అనిత. మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 50 మద్యం షాపులు ఉండగా, వాటిలో 13 బీసీ గౌడ వర్గానికి, 5 ఎస్సీ వర్గానికి, 1 ఎస్టీ వర్గానికి రిజర్వేషన్లు కేటాయించినట్లు ఆమె తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుండి అక్టోబర్ 18 వరకు దరఖాస్తుల స్వీకరణ కొనసాగ నుందని తెలిపారు. ప్రతి దరఖాస్తుకు రూ.3 లక్షల డీడీ/చలాన్ సమర్పించాల్సి ఉంటుందని, అక్టోబర్ 23న ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో లాటరీ ద్వారా షాపులు కేటాయించను న్నట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి కె. అనిత తెలిపారు.



## అకాల వర్షాలతో రైతుల్లో గుబులు

### దెబ్బతింటున్న పంటలు.. ఆందోళనలో రైతులు.. పత్తి పంటకు భారీ నష్టం

గద్వాల ప్రతినిధి: సెప్టెంబర్ 26(నమస్తే ఉదయం) బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారిన నేపథ్యంలో జోగుళాంబ గద్వాల్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఏకధాటిగా కురుస్తున్న వర్షాలతో రైతులు గుండెల్లో దడ మొదలైంది. గురువారం రాత్రి నుండి కురుస్తున్న వర్షాలకు పత్తి పంటతో పాటు వరి, మొక్కజొన్న పంటలకు నష్టం వాటిలే అవకాశముందని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. చాలా ప్రాంతాల్లో పంటలు నీట మునిగాయి. భారీ వర్షాలతో చెరువులు, కుంటల్లో నీళ్లు చేరాయి. వాగులు వంకలు పొంగిపొర్లాయి. రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అప్రమత్తమైన అధికారులు వాగులు దాటకుండా చర్యలు తీసుకుంటున్నారు. అత్యవసరమైతే తప్పా ప్రజలు ఎవరు కూడా బయటకు రావొద్దని సూచిస్తున్నారు. కాగా గురువారం నుంచి కురుస్తున్న వర్షాలకు పత్తి, వరి, తదితర పంటలు నీట మునగడంతో చేతికొచ్చిన పంటలు నీటిపాలయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫలితంగా పంటలను రక్షించుకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

వాన జోరు..

జిల్లా అంతటా వాన జోరు కొనసాగింది. గురువారం రాత్రి నుంచి మొదలుకొని శుక్రవారం రాత్రి కురిసింది. శనివారం సైతం పలు ప్రాంతాల్లో వర్షం కురిసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. అత్యధికంగా గద్వాల్ మండలంలో 23.2 మిల్లీమీటర్లు, అత్యల్పంగా మానవపాడు మండలంలో 7.2 మి.మీటర్ల వర్షపాతం నమోదైంది. ధరూర్ మండలంలో 22.6 మి.మీ, కేటిదొడ్డిలో 16.2మి.మీ, గట్టులో 15.4మి.మీ, మల్దకల్ మండలంలో 16.4మి.మీ అయిజలో16.8మి.మీ, వడ్డేపల్లిలో 13.2మి.మీ, రాజోలీలో 9.6మి.మీ, అలంపూర్ 12.6మి.మీ, ఉండవెల్లిలో 9.2మి.మీ ఇటిక్యాల 13.మీమీ వర్షపాతం నమోదు కాగ, జిల్లా మొత్తంగా 14.6 మి.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు ప్రకటించారు.

నిండా మునిగిన పత్తి రైతులు

ఈ యేడు సీడ్ పత్తికి వాతావరణం అనుకూలించలేదు. సీడ్ పత్తి రైతులకు అకాల వర్షాలు శాపంగా మారాయి. ఇప్పటికే సీడ్ ఆర్గనైజర్లు సీడ్ పత్తికి గిట్టు బాట కల్పించకపోవడం దిగాలుగా ఉన్న రైతాంగానికి గత రెండు నెలల నుంచి కురుస్తున్న వర్షాలకు పత్తికి ఎండ తీవ్రత లేకపోవడంతో దిగుబడి రాలేదని ఆందోళన చెందుతున్నారు. అదే విధంగా రెండు నెలల నుంచి కురుస్తున్న వర్షాలకు సీడ్ పత్తికి ఎర్ర తెగుళ్లు సోకడంతో గతేడాది కంటే ఈ ఏడాది దిగుబడి తగ్గిందని రైతులు వాపోతున్నారు. వరుస వర్షాలు కారణంగా పొలాల్లో వర్షపు నీరు నిలిచి పంట నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. ప్రభుత్వం సీడ్ పత్తి రైతులను ఆదుకోవాలని కోరారు.



బతుకమ్మ ఆడుతున్న మహిళా సంఘాల సభ్యులు




## రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో అంగరంగ వైభవంగ బతుకమ్మ సంబరాలు

బుద్వేల్, సెప్టెంబరు 26 (నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో శుక్రవారం బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. డిప్యూటీ కమిషనర్ బి.సురేందర్ రెడ్డి, డిప్యూటీ ప్రాజెక్టు ఆఫీసర్ స్వాతీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో సర్కిల్ పరిధిలో ఉన్న టౌన్ లెవల్ ఫెడరేషన్, స్లమ్ లెవల్ ఫెడరేషన్, మహిళా సంఘాల సభ్యులు బతుకమ్మ వేడుకలలో పాల్గొన్నారు. రంగు రంగు పూలతో బతుకమ్మలను అమర్చి పాటలు పాడుతు సంతోషంగా గడిపారు. ఈ వేడుకలలో అత్తాపూర్, మైలార్దేవుపల్లి డివిజన్ ల కార్పొరేటర్లు మోంద్ర సంగీత, తోకల శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎ.సదాలక్ష్మి, కమ్యూనిటీ ఆర్గనైజర్లు విజయ్, లక్ష్మణ్, విజయేందర్, రేణుకలతో పాటు టౌన్లెవల్ ఫెడరేషన్ సభ్యులు రోజ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో భక్తిశ్రద్ధలతో అమ్మవారి పూజలు

### శ్రీ ధనలక్ష్మి అలంకరణలో అమ్మవారు



గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26(నమస్తే ఉదయం)గద్వాల పట్టణం రాజవీధిలో వెలసిన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం అమ్మవారు ధనలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈ సందర్భంగా దాదాపు 5,55,00,00 రూపాయలతో ధనలక్ష్మి దేవిని అలంకరించారు. ఇంత పెద్ద మొత్తంలో డబ్బుతో అమ్మవారిని పట్టణ ఆర్యవైశ్యులు అలంకరించారు. నగదు, పూలతో ముగ్ధమనోహరంగా అమ్మవారు దర్శనమిస్తున్నారు. అమ్మవారి చుట్టూ కూడా నగదుతో ఎంతో ఆకర్షణీయంగా అలంకరణ చేశారు. నగదునే పూలుగా చేసి.. అమ్మవారిని అలంకరించారు. అంతా నగదుమయంగా, ఎంతో అద్భుతంగా అలంకరించి అమ్మవారిని చూసేందుకు రెండు కళ్లు చాలవు. ఎంతో ఆకర్షణీయంగా ఉన్న అమ్మవారిని దర్శించుకుని భక్తులు పరశించిపోతున్నారు.

## గద్వాల ప్రభుత్వ పీజీ కళాశాలలో ఘనంగా ఐలమ్మ జయంతి




గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26 (నమస్తే ఉదయం)గద్వాల్ లో ప్రభుత్వ పీజీ సెంటర్ లో సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చవ్వా వెంకట్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వీర నారి చాకలి ఐలమ్మ పోరాట పటిమను వివరిస్తూ తెలంగాణ రైతంగా పోరాటంలో దొరలు,మరియు రజాకార్ల దూరాగతాలకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ స్ఫూర్తిని నేటి తరం విద్యార్థిని విద్యార్థులు ముఖ్యంగా మహిళలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ గోపినాథ్ రాథోడ్, పి, డాక్టర్ మహేందర్, శ్రీ వంగూరి గణేష్, మహమ్మద్ రఫి, యల్.నవీన్ గౌడ్, నరేష్ రెడ్డి, నమ్రత అలాగే బోధనేతర సిబ్బంది అన్వేష్, రాజేష్, కలీమ్ , విద్యార్థులు పాల్గొన్నారు.



## అక్రమంగా ఆహ్వాన చేస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కేటిదొడ్డు, సెప్టెంబర్26(నమస్తే ఉదయం)ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ ను కేటిదొడ్డి పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు చెప్పారు. కర్ణాటక రాష్ట్రం యాపల్ దిన్నె గ్రామానికి చెందిన సవారన్న అక్రమంగా ఇసుకను కేటిదొడ్డి మండలంలోకి తరలిస్తున్న క్రమంలో శుక్రవారం ఇర్కిచేడు గ్రామ శివారులు పోలీసులు పట్టుకుని విచారించగా ఎలాంటి అనుమతులు లేవని తేలింది, కర్ణాటక రాష్ట్రం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. ఇసుక ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు



## సీపీ ఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి

### రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26(నమస్తే ఉదయం) ఉద్యోగులకు భద్రతలేని సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ కాంట్రిబ్యూటరీ పింఛన్ స్కీమ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి డిమాండ్ చేశారు. పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. గద్వాల్ జిల్లా కలెక్టరేట్ లో టీజీ సీపీఎస్ఈయూ రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని ఉద్యోగులకు సీపీఎస్ సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి మాట్లాడుతూ రిటైర్డ్ సీపీఎస్ ఉద్యోగులకు కొందరికి కేవలం 420 పెన్షన్ రావడం బాధకరం అని, చనిపోయిన సీపీ ఎస్ ఉద్యోగుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు.గత ప్రభుత్వాలు సీపీ ఎస్ ను రద్దు చేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వలేదని , కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎజెండాలో సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ ను పునరుద్దరాస్తామని చెప్పారని, దేశంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ఇప్పటికే సీపీఎస్ రద్దు అయిందని అన్నారు. కలెక్టరేట్ లోని సీపీఎస్ ఉద్యోగుల ప్రాన్ సమస్యలు అడిగి తెలుసున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సందీప్ పులి జ్వాల, గద్వాల జిల్లా నాయకులు పచ్చిపాల సుదర్శన్, లక్ష్మీ ,కర్ణాకర్, అజిత్, వేణు గోపాల్, సురేందర్, రిషిరాజ్ , వీరేశ్, సత్యానంద్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎబివిపి విద్యార్థి నాయకులను ఘనంగా సన్మానించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



యూనివర్సిటీ విద్యార్థి సంఘం నాయకులుగా ఎన్నికైన వారిని సన్మానిస్తున్న గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,

శేరిలింగంపల్లి: సెప్టెంబర్ 26, నమస్తే ఉదయం, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన ఎబివిపి విద్యార్థి నాయకులను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎబీవీపీ జాతీయ సంస్థా కార్యదర్శి ఆషిష్ చౌహాన్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ యూనివర్సిటీలో విజయం సాధించి విద్యార్థుల సమస్యలు తీర్చడంలో కీలకపాత్ర పోషించాలని సూచించారు. విద్యార్థి సంఘం ప్రెసిడెంటు శివ పాలేపు, వైస్ ప్రెసిడెంట్ దేవేంద్ర, జనరల్ సెక్రటరీ శృతి, జాయింట్ సెక్రటరీ సౌరబ్ శుక్ల, స్పోర్ట్స్ సెక్రటరీగా జ్వాల ప్రసాద్, కల్చరల్ సెక్రెటరీ వీనస్ విజయం సాధించిన సభ్యులకు ముఖ్య అతిధులు సన్మానించారు. యూనివర్సిటీలో విద్యార్థులంతా ఏకతాటిగా నిలిచి గత ఆరు సంవత్సరాలుగా ఎన్ఎస్ యు ఐ, లెఫ్ట్ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పడిన యూనియన్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో విఫలమైనట్లు తెలిపారు. దేశంలో యువతకి ఈ ఎన్నికల ద్వారా జాతీయవాదమే దేశానికి భద్రత అని మరొసారి సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు నిరూపించారని వివరించారు. వామపక్ష విద్యార్థి సంఘాలకు అడ్డాగా చెప్పుకునే సెంట్రల్ యూనివర్సిటీలో భారీ మెజారిటీ మధ్యలో ఏబీవీపీ ప్యానెల్ విజయం సాధించడం చూస్తుంటే వామపక్ష వామపక్ష భావజాలానికి దేశంలో నూకలు చెల్లాయానే విషయం విద్యార్థి సంఘ ఎన్నికల ద్వారా తేటతెల్లమవుతుందన్నారు. కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘమైన ఎన్ఎస్ యుఐ కి నోటా కంటే తక్కువ ఓట్లు రావడం చూస్తుంటే కాంగ్రెస్ సిద్ధాంతానికి, వారు చేస్తున్న విషప్రచారానికి విద్యార్థులు క్యాంపస్ పరిసరాలలో రాజకీయాలను తిప్పికొట్టినట్లు ఉందని తెలిపారు. క్యాంపస్‌లో ప్రశాంత వాతావరణం ఏర్పాటు చేయడంలో భూముల పరిరక్షణ విషయంలో ఏబీవీపీ ముందుండి పోరాడిన తీరును విద్యార్థుల అర్థం చేసుకున్నారు. సమస్యలపై స్పందిస్తూ ఉద్యమాల ద్వారా సమస్యల పరిష్కారానికి చేసిన కృషిని గుర్తించి విద్యార్థులు ఏబీవీపీకి పట్టం కట్టారు అని గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ రాందీన్,రంగారెడ్డి జిల్లా అర్బన్ వైస్ ప్రెసిడెంట్ మాదాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ సేవ పక్షం కన్వీనర్ గంగల రాధాకృష్ణ యాదవ్, రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, సీనియర్ నాయకురాలు వరలక్ష్మి ధీరజ్ సీనియర్ నాయకులు శ్రీరాములు, తిరుపతి, ప్రసాద్, రంగస్వామి, రమేష్, నిఖిల్ యాదవ్, డివిజన్ నాయకులు, స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## జూపార్కు సమీపంలోని ఓల్డ్ సిటీ ఐటిఐలో

### నేడు 'అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్' ప్రారంభం

### -ఐటీఐ , ఏటిసి ప్రిన్సిపాల్ ఎస్.రేణుక వెల్లడి.

బహదూర్ పుర, సెప్టెంబర్ 26(నమస్తే ఉదయం) పాతబస్తీ జూపార్కు సమీపంలోని తాడ్ బన్ లోగల ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలో నూతనంగా రూ. 40 కోట్ల వ్యవయంతో టాటా టెక్నాలజీస్ సౌజన్యంతో అభివృద్ధి చేసిన 'అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్'ను ఈనెల 27వ తేదీన ప్రభుత్వ ప్రారంభించనున్నట్లు ఐటీఐ మరియు ఏటిసి ప్రిన్సిపాల్ ఎస్.రేణుక తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా ప్రవేశపెట్టిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కోర్సుల పరంపరలో భాగంగా ఈ సెంటర్ ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సమక్షంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ,కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ వనరుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం ఉంటుందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ, ఎం.అనిల్ కుమార్ యాదవ్, బహదూర్ పుర శాసనసభ్యుడు మహమ్మద్ ముబీన్, శాసన మండలి సభ్యులు మీర్జా రియాజ్ హుల్ హసన్, సురభి వాణిదేవి, మిర్జా రహమత్ బేగ్, ఏ.వి.ఎన్. రెడ్డి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మహమ్మద్ ఖదీర్ తోపాటు ప్రిన్సిపల్ సెక్రటరీ, కార్మిక ఉపాధి మరియు శిక్షణ విభాగం కమిషనర్ దాన కిషోర్, జిల్లా కలెక్టర్ హరిచంద్ర దాసరి, టిజిఐఐసి మేనేజింగ్ డైరెక్టర్ శశాంక్, బీడీఎల్ చైర్మన్ అండ్ ఐఎంసి అడిషనల్ జనరల్ మేనేజర్ జి.చీన, జాయింట్ డైరెక్టర్ ఎస్.వి.కే నగేష్, రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఎస్ .రాజా, డిప్యూటీ డైరెక్టర్ ట్రైనింగ్ పి.నరసయ్య తదితరులు పాల్గొన్నారు ఆమె వివరించారు. ఈ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ద్వారా కొత్త భవిష్యత్ కోర్సులు విద్యార్థులకు అందించే లక్ష్యంతో ఇండస్ట్రీ 4.0 అడ్వాన్స్‌డ్ మెషిన్ పరికరాలతో ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. అందు కోసం టాటా టెక్నాలజీ లిమిటెడ్ తన సిఎస్ఆర్ పథకం , ఐటీఐ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధులతో ఆధునాతన భవనం విద్యార్థులకు శనివారం నుంచి అందుబాటులో రావడం పట్ల ప్రిన్సిపాల్ ఎస్.రేణుక సంతోషం వ్యక్తం చేశారు.



## ట్రాఫిక్ ఇబ్బందులు అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలి

### సైబరాబాద్ జాయింట్ సీపీ గజరావు భూపాల్

శేరిలింగంపల్లి: సెప్టెంబర్, 26 (నమస్తే ఉదయం)గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లు జలమైయంగా ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడటంతో పోలీసులు ముందస్తు చర్యలకు ఉపక్రమించారు. సైబరాబాద్ జాయింట్ సీపీ గజరావు భూపాల్ గచ్చిబౌలి, మాదాపూర్, మియాపూర్, కూకట్ పల్లి తోపాటులో తట్టు ప్రాంతాలు సందర్శించి తీసుకోవల్సిన జాగ్రత్తలు సూచించారు. ఉదయం 9 నుండి 12 వరకు సాయంత్రం 5 నుంచి 9 వరకు ఐటీ ఉద్యోగాలు కార్యాలయాలకు వెళ్లి వచ్చే సమయంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని వివరించారు. స్వయంగా జాయింట్ సీపీ తిరుగుతూ వర్షం నీరు నిలిచిపోయిన ప్రాంతాలలో డిఆర్ఎఫ్ బృందాల సహకారంతో ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందికి వివరించారు. సెంట్రల్ యూనివర్సిటీ, హెరిటేజ్, విప్రో జంక్షన్, శిల్పారామం ముందు, మాదాపూర్ పెట్రోల్ పంపు చౌరస్తాతోపాటు. అండర్ పాస్ లలో వర్షం నీరు నిలువ కుండా చూడాలని ట్రాఫిక్ అధికారులకు సిబ్బంది సూంచించారు. జాయింట్ సీపీ వెంట డీసీపీలు ఏసీపీలు, సీఐలు పాల్గొన్నారు.

## మియాపూర్-2 డిపోలో నిజాయితీ చాటుకున్న మహిళా కండక్టర్



శేరిలింగంపల్లి : సెప్టెంబర్ 26, (నమస్తే ఉదయం) మియాపూర్ 2 డిపోలో మహిళా కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్న అనిల తనకు దొరికిన సుమారు 2 గ్రాముల బంగారు చెవి కమ్మలును డిపో అధికారులకు అప్పగించి తన నిజాయితీని చాటుకన్నారు. సోమవారము విధి నిర్వహణ దొరికిన రెండు గ్రాముల బంగారం చెవి కమ్మలు దొరకడంతో డిపో అధికారులకు అందజేశారు. మమతా బెనర్జీ అనే మహిళ సోమవారం బంగారు చెవి కమ్మలను బస్సులో పోగొట్టుకున్నట్లు డిపో అధికారులకు పిర్యాదు చేయడం జరిగింది. అనిల అప్పగించి చెవి కమ్మలు లతోపాటు మమతా బెనర్జీ కొనుగోలు రశీదులను అధికారులు పరిశీలించారు. అనంతరం ఆధారాలు పరిశీలన డిపో అధికారులు చెవి కమ్మలు మమతా బెనర్జీవే నని నిర్ధారించుకుని అమెకుఅప్పగించారు. సోమవారం కూకట్‌పల్లి నుండి ఎస్ఆర్ నగర్ వరకు బస్సులో ప్రయాణించిదని అధికారులు నిర్ధారణకు వచ్చారు. అనంతరం డిపో మేనేజర్ సెక్యూరిటీ సిబ్బంది సూపర్వైజర్ల సమక్షంలో చెవి కమ్మలు యజమానికి అప్పగించడం జరిగింది. నిజాయితీని గుర్తించి డిపో మేనేజర్ అనిలని ఘనంగా సత్కరించారు.



మైలార్ దేవుపల్లి డివిజన్లో నిర్వహిస్తున్న శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న కార్తీక్ రెడ్డి

## శ్రీ దుర్గా మాత ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి:

### రాజేంద్రనగర్ నియోజకవర్గం బారాస ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి

రాజేంద్రనగర్,సెప్టెంబర్26(నమస్తే ఉదయం)అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పి.కార్తీక్ రెడ్డి అన్నారు.దేవి నవరాత్రులలో పురస్కరించుకొని శుక్రవారం మైలార్ దేవ్ డివిజన్ పరిధిలోని పలు మండపాలను ఆయన దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...శ్రీలక్ష్మీదేవి రూపంలో అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.అమ్మవారి ఆశీస్సులు అందరి పైన ఉండాలని,ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పి.కార్తీక్ రెడ్డి ఆకాంక్షించారు.దసరా ఉత్సవాలను ప్రజలు సంతోషంగా,శాంతియుతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.అమ్మవారిని దర్శించుకున్న వారిలో మైలార్ దేవ్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్,ఇతర నాయకులు ఉన్నారు.



## వీర నారి చాకలి ఐలమ్మ

శేరిలింగంపల్లి : సెప్టెంబర్ 26, (నమస్తే ఉదయం)చాకలి ఐలమ్మ 130వ జయంతిని కొండాపూర్ 8 బెటాలియన్ ఘనంగా నిర్వహించారు. కమాండెంట్ ఎం. రామకృష్ణ అద్వర్యంలో ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కామాండెట్ రామకృష్ణ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ధైర్య సాహసాలు అద్భుతమని అమె తెలంగాణ వీర నారిఅని కోనియాడారు. ఐలమ్మ పోరాటం నేటి యువతకు ఆదర్శనియామని చెప్పారు. నేటి తరం మహిళలు ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నీజాం నిరంకుశత్వం పై వీరోచితంగా పోరాడిన వీర వనిత తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు ఎం. నాగభూషణం, డీ సత్యానారాయ, ఎం. పార్ధసారధి రెడ్డి, రహేమాన్, రాంబాబు, ఆర్ఎస్ఐ బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.



## భూస్వామ్య వ్యవస్థను రూపుమాపిన ఘనత తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి(జవహర్ నగర్) సెప్టెంబర్ 26 ( నమస్తే ఉదయం ) భూస్వామ్య వ్యవస్థను రూపుమాపిన ఘనత తెలంగాణ వీర వనిత చాకలి అయిలమ్మకి దక్కుతుందని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిపాక లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధి అంబేద్కర్ నగర్ గోబీ ఘాట్ లో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ భూస్వామ్య వ్యవస్థ రూపుమాపిన ఘనత తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మకి దక్కుతుందని కొనియాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరోచిత పోరాటం చేసి భూస్వాముల గుండెల్లో వణుకు పుట్టించారని చెప్పారు. ఆమె చేసిన సాహసాలు మహిళా శక్తికి నిదర్శనం అన్నారు. మేడ్చల్ మకజిగిరి జిల్లా రజక సంఘం అధ్యక్షులు చాగంటి వెంకటేష్, మేడ్చల్ జిల్లా యూత్ అధ్యక్షులు పోలాస సాయికుమార్, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు మైలారం జనార్ధన్, జిల్లా సహాయ కార్యదర్శి పోలాస అశోక్, కాప్రా మండల అధ్యక్షులు పోలాస కిరణ్, అంబేద్కర్ నగర్ అధ్యక్షులు చీమల కొండూరు యాదగిరి, సిద్ధయ్య, సిహెచ్ కృష్ణ, నరేష్,గిరి, నరసమ్మ, కనకమ్మ, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు



ఐలమ్మకు నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్.

## విముక్తి కోసం పోరాటం చేసిన వీర నారిమణి ఐలమ్మ

### మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్

శేరిలింగంపల్లి. సెప్టెంబర్ నమస్తే ఉదయం భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే ఎం బిక్షపతి యాదవ్ అన్నారు. ఐలమ్మ 130 వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని హాఫిస్ పేటలో ఏర్పాటు చేసిన సమావేశానికి బిక్షపతి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. నిజాం నిరంకుశ పాలన భూస్వాముల అణచివేతకు వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటంలో ఐలమ్మ చేసిన కృషి మరువలేనిదన్నారు. కౌలు భూమిని దొర గుండాలు లాక్కోవాలని చూసినప్పుడు ఒంటరిగా ధైర్యంగా వారిని తరిమికొట్టి పంటను కాపాడుకున్న ధైర్యశాలి అన్నారు. ఆమె పోరాటమే వేలాది మందికి స్ఫూర్తినిచ్చిందని బహుజన వర్గానికి చెందిన మహిళ సొంతంగా భూమిని సాగు చేయడాన్ని దొరలు సహించలేకపోయినా వారి అహంకారాన్ని ఆధిపత్యాన్ని ప్రశ్నించి ఆత్మగౌరవాన్ని సగర్వంగా నిలబెట్టిన ధీర వనిత అని బిక్షపతి యాదవ్ చెప్పారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వచ్చే ఎడాదికి చాకలి ఐలమ్మ విగ్ర ఆవిష్కరణ జరగాలని దానికి తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయిన మహేష్ యాదవ్,రాజ్ కుమార్, రవిముదిరాజ్, నవీన్, అశోక్, బిక్షపతి, లక్ష్మణ్, కుమార్ సాగర్, రాజుతోపాటు సంఘం సభ్యులు పాల్గొన్నారు.



మైలార్దేవ్పల్లి చౌరస్తాలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్

## తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయాల కోసం కృషి చేయాలి

### మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్

రాజేంద్రనగర్,సెప్టెంబర్26(నమస్తే ఉదయం)తెలంగాణ వీరనారి చాకలిఐలమ్మ దొరల రజాకర్ల అరాచకాలను ఎండగట్టేందుకు ఎంతగానో కృషి చేశారని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ అన్నారు.శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ...చిట్యాల చాకలి ఐలమ్మ దొరల రజాకర్ల అరాచకాలను ఎండగడుతూ సామాజిక సమానత్వం కోసం,స్వాతంత్ర్య సమరంలో అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మ స్ఫూర్తిని ప్రపంచానికి తెలియజేసిన వీరనారిమని స్మరించుకుంటూ,ఆమె త్యాగాలు ఈ తరం యువతకు ప్రేరణగా నిలుస్తాయని,భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ పోరాట స్ఫూర్తిని చాటిన వీరవనిత చాకలి ఐలమ్మ అని వ్యాఖ్యానించారు.వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు అన్నారు. భూమికోసం భుక్తి కోసం పోరాటం చేసిన వీర వనిత అని కొనియాడారు.ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ, స్ఫూర్తిగా తీసుకోవాలని,ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని,రజాకర్ల ఆకృత్యాలను,ఆగడాలను నిరసిస్తూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ముందు వరుసలో నిలిచిన మహనీయురాలు చాకలి ఐలమ్మ అన్నారు.సమాజంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తీసుకు వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు అక్కెం రాఘవేందర్ యాదవ్,మైసిరెడ్డి,లక్ష్మిగూడ రజక సంఘం నాయకులు వేణుగోపాల్, ముత్యాల పందిరి మహేష్,నాని ,విష్ణు,ఆపో్క రాజు,ముత్యాల పందిరి మల్లేష్, మహేష్, నరేష్ యాదవ్,భూదేవి సరిత,అరుణరెడ్డి,సుగుణ రెడ్డి,కృష్ణ ముదిరాజ్,జె.సునీల్, విష్ణు,రాఘవేందర్,జంగయ్య,రిషి,అశోక్ కుమార్,బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

### ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

రాజేంద్రనగర్,సెప్టెంబర్26(నమస్తే ఉదయం) కాటేదాన్ వాసవి కన్యాక పరమేశ్వరి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.శుక్రవారం ఐదో రోజు పూజా కార్యక్రమాలలో భాగంగా అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.మహాలక్ష్మి అమ్మ వారికిపూలతో అలంకరించారు.అమ్మవారికి పుష్పార్చన,కుంకుమార్చన,విశేష పూజలు జరిపారు.అమ్మవారి పూజల్లో మహిళలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే అకాంక్షించారు.దేవి నవరాత్రులు నిష్టతో భక్తి శ్రద్ధలతో జరుపుకున్నవారికి అమ్మవారు ఆశీస్సులు ఎల్లప్పుడు ఉంటాయిని అన్నారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ పూజల్లో ఆలయ ప్రముఖులు, స్థానికులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733